మంగళవారం 14-5-2024

# ముందడుగు దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 334, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp: 9491114616


email: mundadugu111@gmail.com

# రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి

- అత్యధికంగా మెదక్, అతి తక్కువ హైదరాబాద్ పోలింగ్
- పోలింగ్ శాతంపై మంగళవారం స్పష్టత
- తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణలో జరిగిన లోక్ సభ ఎన్నికలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరిగింది. సమస్యాత్మక ప్రాంతాలు 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగిసింది. రాష్ట్రంలో పోలింగ్ ముగిసిన తరువాత తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని, శాంతి భద్రత సమస్యలు తలెత్తలేదని చెప్పారు. ఎన్నికల సందర్భంగా తలెత్తిన సంఘటనలు, ఫిర్యాదులతో సోమవారం 38 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఓటింగ్ ముగిసిన తరువాత ఈవీఎంలను రాత్రి ఒకటి, రెండు గంటల వరకు తరలించి భద్రపరచనున్నట్లు తెలిపారు. ఒకవేళ పోలింగ్ కేంద్రం వద్దే కౌంటింగ్ సెంటర్ ఉన్నట్లయితే అక్కడే స్ట్రాంగ్ రూమ్ లకు ఈవీఎంలు తరలిస్తామన్నారు. పోలింగ్ శాతం ఎంత నమోదు అవుతుందో ఇప్పుడే చెప్పలేం. సోమవారం అర్ధరాత్రి లేక మంగళవారం ఉదయం పోలింగ్ శాతంపై క్లారిటీ వస్తుంది. గతంలో లాగే హైదరాబాద్ లో ఈ ఎన్నికల్లోనూ అతి తక్కువ శాతం పోలింగ్ నమోదైనట్లు' పేర్కొన్నారు.



### మధ్యాహ్నం నుంచి పెరిగిన ఓటింగ్

మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు అధికంగా వచ్చారు. ఈవీఎంలలో సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాం. మంగళవారం ఉదయం 11 గంటలకు స్క్రూటినీ చేసిన తరువాత రీ పోలింగ్ అవసరమా లేదా తేలుతుంది. అత్యధికంగా మెదక్ లో 71.33 శాతం, అత్యల్పంగా హైదరాబాద్ లో 39.17 శాతం పోలింగ్ జరిగిందన్నారు. పోలింగ్ శాతంపై మంగళవారం స్పష్టత వస్తుందన్నారు. మార్చి నుంచి ఇప్పటివరకూ రూ.330 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఈసీఐ పోర్టల్ ద్వారా 415 ఫిర్యాదులు రాగా, 1950 టోల్ ఫ్రీ ద్వారా 21 ఫిర్యాదులు, సీ విజిల్ ద్వారా 225 ఫిర్యాదులు వచ్చాయన్నారు.



## తన తల్లిపై ప్రజ్వల్ అత్యాచారం చేసాడు

వివరాలు 3లో



# ఈడీ రూ.2,200 కోట్లు బయటపెట్టింది

- కాంగ్రెస్ హయాంలో కేవలం రూ.35లక్షలే
- బిహార్ పర్యటనలో మోడీ వ్యాఖ్యలు

**ముందడుగు బీహార్:**

ఈడీ వంటి దర్యాప్తు సంస్థలకు వ్యతిరేకంగా వారు (విపక్ష నేతలు) ఎందుకు గొంతు చించుకుంటున్నారో నేను చెప్తాను. కాంగ్రెస్ హయాంలో ఈడీ కేవలం ఓ స్కూల్ బ్యాగులో దాచిన రూ.35లక్షలను మాత్రమే స్వాధీనం చేసుకోగలిగింది. అదే మేం అధికారంలో వచ్చిన తర్వాత దర్యాప్తు సంస్థ ఇప్పటివరకు దాదాపు రూ.2,200 కోట్ల అవినీతి సొమ్మును బట్టబయలు చేసిందని బిహార్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. హజీపుర్, ముజఫర్పుర్, సరణ్‌లో వరుసగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మిగతా 2లో

## మహిళల కోసం విప్లవాత్మక గ్యారంటీలు

- గ్యారంటీలతో మహిళల స్థితిగతులు మారుతాయి
- మహాలక్ష్మి పథకంతో ప్రతి పేద మహిళకు లక్ష
- వీడియో సందేశం విడుదల చేసిన సోనియా గాంధీ



వివరాలు 2లో



## తమ ఓటు తమకు వేసుకోలేకపోయిన తెలంగాణ ఎంపీ అభ్యర్థులు

వివరాలు 3లో

## ఇప్పుడు తొందర్లోనే పెళ్లి చేసుకోవాలి

### పెళ్లి గురించి రాహుల్ గాంధీ కామెంట్

**ముందడుగు జాతీయం:**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత నేత రాహుల్ గాంధీ సోమవారం రాయ్‌బరేలీ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో తన సోదరి మిగతా 2లో





## మా బాధ్యతగా మేము ఓటేసినం..!

వివరాలు 4లో

ముందడుగు
మంగళవారం, 14-5-2024, హైదరాబాద్

# మహిళల కోసం విప్లవాత్మక గ్యారంటీలు

**ముందడుగు జాతీయం**

దేశంలో నెలకొన్న తీవ్ర సంక్షోభం వల్ల మహిళలు గడ్డుకాలం ఎదుర్కొంటున్నారని తమ మ్యానిఫెస్టోలో పేర్కొన్న గ్యారంటీలతో దేశంలో మహిళల స్థితిగతులు పూర్తిగా మారిపోతాయని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ సోమవారం విడుదల చేసిన వీడియో సందేశంలో అన్నారు. అలాంటి వారందరికీ కాంగ్రెస్ హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల లబ్ధి చేకూరుతుందని తెలిపారు. స్వాతంత్ర్య సంగ్రామం మొదలుకొని నేటి ఆధునిక భారత నిర్మాణం వరకు మహిళల కృషి మరువలేనిది. కానీ, ద్రవ్యోల్బణం వల్ల నేడు వారు తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్నారు. వారి కష్టానికి న్యాయం చేకూర్చేందుకు కాంగ్రెస్ విప్లవాత్మక గ్యారంటీతో ముందుకొచ్చింది. మహాలక్ష్మి పథకంతో ప్రతి పేద మహిళకు సంవత్సరానికి రూ.1 లక్ష లభిస్తాయి'' అని సోనియా గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే తాము అమలు చేస్తున్న గ్యారంటీల వల్ల అనేక కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని సోనియా పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు, ఆహార భద్రత వంటి విప్లవాత్మక చర్యల ద్వారా కోట్లాది మంది భారతీయులకు కాంగ్రెస్ పార్టీ సాధికారత కల్పించిందన్నారు. మహాలక్ష్మి ద్వారా దాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సోనియా గాంధీ వీడియో సందేశాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సహా పలువురు పార్టీ నేతలు తమ 'ఎక్స్' ఖాతాల్లో పోస్ట్ చేశారు. ఒక్క ఓటు విలువ సంవత్సరానికి రూ.లక్షతో సమానమని సోనియా సందేశాన్ని షేర్ చేస్తూ రాహుల్ గాంధీ అన్నారు.

# ఈడీ రూ.2,200 కోట్లు బయటపెట్టింది

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఈడీ దాడులపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలకు గట్టి కౌంటర్ ఇచ్చారు. మేము బయట పెట్టిన ఆ నోట్ల గుట్టలను తరలించాలంటే కనీసం 70 చిన్న ట్రక్కులు కావాలి. రాజకీయ నాయకులపై జరిపిన సోదాల్లో బయటపడిన డబ్బంతా దేశంలోని పేద ప్రజలదే'' అని మోదీ వ్యాఖ్యానించారు. భాజపాలో మోదీ తర్వాత ప్రధాని అభ్యర్థి ఎవరు? అంటూ విపక్షాలు చేసిన విమర్శలపై నా ఆయన స్పందించారు. ''పార్టీలో నాకు వారసులు లేరని అంటున్నారు. సామాన్య ప్రజలే నా వారసులు అని ఆయన అన్నారు.

# ఇప్పుడు తొందర్లోనే పెళ్లి చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ప్రియాంకా గాంధీతో కలిసి మీటింగ్‌లో పాల్గొన్నారు. అయితే సభకు వచ్చిన జనం ఓ ప్రశ్న వేశారు. దాని గురించి స్టేజ్ మీద ఉన్న ప్రియాంకా గాంధీ.. రాహుల్‌కు చెప్పింది. సభకు వచ్చిన జనానికి ముందు సమాధానం ఇవ్వాలని ఆమె కోరారు. అప్పటికే ప్రసంగాన్ని ముగించిన రాహుల్.. సోదరి ప్రియాంకా చెప్పిన విషయాన్ని గమనించి బదులిచ్చారు. జనం పెళ్లి గురించి అడుగుతున్నట్లు ప్రియాంకా చెప్పగానే.. మీరేమి అడగాలనుకుంటున్నట్లు రాహుల్ మైక్‌లో అడిగారు. ఆ తర్వాత చిరు నవ్వు చిందిస్తూ.. ప్రశ్న ఏంటో అడగండి అంటూనే ఆయన ఓ విషయాన్ని చెప్పారు. ఇక ఇప్పుడు తొందరల్లోనే చేసుకోవాల్సి ఉంటుందని పెళ్లి గురించి రాహుల్ కామెంట్ చేశారు. అబ్ జల్దీ కర్నీ పడేగి అంటూ వ్యాఖ్యానించారు. ఆ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నది.

# జూన్ 5న జైలు నుంచి బయటకు వస్తా

- తన సెల్‌లో రెండు సీసీటీవీ కెమెరాలు
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వెల్లడి



**ముందడుగు ఢిల్లీ:**

దేశంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిస్తే.. జూన్ 5న తిహార్ జైలు నుంచి విడుదలవుతానని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లనుద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మద్యం పాలసీ కేసులో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. మళ్లీ జూన్ 2న లొంగిపోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఆయన మాట్లాడుతూ 'తిహార్‌లోని తన సెల్‌లో రెండు సీసీటీవీ కెమెరాలు ఉన్నాయి.

ఫీడ్‌ను 13 మంది అధికారులు పర్యవేక్షించారు. సీసీటీవీ ఫీడ్‌ను పీఎంవోకు సైతం అందించారు. మోదీ సైతం పర్యవేక్షిస్తున్నారు. మోదీకి తనపై ఎలాంటి పగ ఉందో నాకు తెలియదు. బాత్‌రూమ్‌కి వెళ్లడానికి నేను రాత్రి ఏ సమయానికి లేస్తానో కూడా వారు పర్యవేక్షించేవారు' అన్నారు. కేజ్రీవాల్ డిప్రెషన్‌లో లేరని.. తనకు హనుమంతుడి ఆశీస్సులు ఉన్నాయని వారికి చెప్పాలనుకుంటున్నానన్నారు. తాను జూన్ 2న తిహార్ జైలుకు వెళ్లినప్పటికీ.. జూన్ 4న జైలులోనే ఫలితాలను చూస్తానన్నారు. ఇండియా కూటమి గెలిస్తేనే జూన్ 5న మళ్లీ బయటకు వస్తానన్నారు. మనం ఇప్పుడు కష్టపడకపోతే మళ్లీ ఎప్పుడు కలుస్తామో తెలియదన్నారు.



# బిజెపికి 200 సీట్లు కూడా రావు

- కూటమి అధికారంలోకి వస్తుంది
- సీఎం మమతా బెనర్జీ ధీమా

**ముందడుగు పశ్చిమ బెంగాల్:**

దేశంలో నరేంద్ర మోడీ సారథ్యంలోని బిజెపి కూటమిని మట్టికరిపించి విపక్ష ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకొస్తామని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమి బీజేపీని నిలువరించేలా తాము బెంగాల్ నుంచే కూటమికి సాయం చేస్తామని చెప్పారు. తనకు అందిన సమాచారం ప్రకారం ఎన్డీయే కేవలం 190 నుంచి 195 స్థానాలకే పరిమితమవుతుందని, విపక్ష ఇండియా కూటమి 315 స్థానాల్లో గెలుపొందుతుందని అన్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లా బన్గావ్‌లో దీదీ లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మోదీ సర్కార్‌కు భంగపాటు తప్పదని ఆమె పేర్కొన్నారు. విపక్ష ఇండియా కూటమి కేంద్రంలో అధికార పగ్గాలు చేపడుతుందని దీదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఊపిరి

## మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి భారత సుదర్శన్

**ముందడుగు హైదరాబాద్:**



ప్రజాస్వామ్యంలోనే ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో ఉంటారని, ఎన్నికలు మన ప్రజాస్వామ్యానికి ఊపిరిలాంటివని సామాజిక, రాజకీయ ఉద్యమ నేత మల్కాజిగిరి పార్లమెంట్ ఎం.పి.అభ్యర్థి భారత సుదర్శన్ అన్నారు. ఉప్పల్ లోని ఎంపిపి పాఠశాలలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడమనేది కూడా ప్రజా సమస్యల పరిష్కార ఉద్యమంలో భాగమేనన్నారు. ఎన్నికలు, ఓట్లు వేయడం ప్రజలుగా మనకు అత్యంత ముఖ్యమైనవని భారత సుదర్శన్ అన్నారు.

# 15 ఏళ్ల తర్వాత తన ఓటు తనకు వేసుకున్న పద్మారావు

**ముందడుగు హైదరాబాద్:**

తెలంగాణలో సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ 15 ఏళ్ల తర్వాత తన ఓటు తనకు వేసుకున్నారు. పద్మారావు గౌడ్, ఆయన కుటుంబ సభ్యుల ఓట్లు మోండా మార్కెట్ పరిధిలో ఉంటాయి. అయితే ఈ మోండా మార్కెట్ సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. దీంతో ఎమ్మెల్యే ఎన్నికల్లో పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యులు సనత్ నగర్ అభ్యర్థిలకు ఓటు వేయాల్సి వచ్చేది. అయితే పద్మారావు గౌడ్ ఈసారి ఎంపీ పోటీ చేస్తున్నారు. మోండా మార్కెట్ సికింద్రాబాద్ పరిధిలోకి వస్తుంది. దీంతో పద్మారావు గౌడ్, ఆయన కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మోండా మార్కెట్ లోని ఇస్లామియ హైస్కూల్ లో ఓటు వేశారు. పద్మారావు గౌడ్ 2009లో తన ఓటు తనకే వేసుకున్నారు. అప్పుడు మోండా మార్కెట్ సికింద్రాబాద్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఉండేది. 2009 నియోజకవర్గాల పునర్ వ్యవస్థికరణలో భాగంగా సనత్ నగర్ లోకి వెళ్లింది.



ముందడుగు
మంగళవారం, 14-5-2024, హైదరాబాద్

# తన తల్లిపై ప్రజ్వల్ అత్యాచారం చేసాడు

**దుస్తులు విప్పాలని నన్ను బలవంతం చేసాడు ▪ సిట్ అధికారుల ఎదుట మహిళ వాంగ్మూలం**





**ముందడుగు బెంగళూరు:**

ప్రజ్వల్ రేవణ్ణ తన తల్లిపై నాలుగైదేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో అత్యాచారానికి పాల్పడినట్లు ఓ మహిళ ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించాడని తెలిపింది. ''ఆయన మా అమ్మ ఫోన్‌కు కాల్ చేసి.. వీడియో కాల్‌లో మాట్లాడాలని నన్ను బలవంతం చేసేవాడు. నా దుస్తులు విప్పాలని అడిగేవాడు. నేను అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడు'' అని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ప్రజ్వల్, హెచ్‌డీ రేవణ్ణ తన తల్లిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపింది. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరించి తనపై, తన తల్లిపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని.. కేవలం ముగ్గురు మాత్రమే వారి దారుణాలను బయటపెట్టారని చెప్పింది. ఈ ఘటన అనంతరం తమ భూమిని కూడా బలవంతంగా అమ్ముకోవాల్సి వచ్చిందని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకూ ప్రజ్వల్ రేవణ్ణ, ఆయన తండ్రిపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.



# స్ట్రెచర్‌పై వచ్చి ఓటు హక్కు వినియోగం

**క్యాన్సర్‌తో పోరాడుతూ లేవలేని స్థితిలో మహిళ**

**ముందడుగు బీహార్:**

గత కొన్నాళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతూ లేవలేని స్థితిలో ఉన్న ఒక మహిళ కుటుంబసభ్యుల సహాయంతో స్ట్రెచర్‌పై వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు... బిహార్‌లోని దర్భాంగ స్థానిక పాఠశాలలో పోలింగ్‌బూత్‌ను ఏర్పాటుచేశారు. చౌగ్మా ప్రాంతానికి చెందిన సుభద్రాదేవి తన ఓటును వినియోగించుకోవాలనుకున్నారు. ప్రస్తుతం క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆమె నడవలేని స్థితిలో ఉన్నారు. అయినా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలనే ఆశయంతో కుటుంబసభ్యుల సహాయంతో స్ట్రెచర్‌పై వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆమె కుమారుడు విజయ్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ ''మా అమ్మ చాలాకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఎక్కువ కాలం బతకనని తెలిసినా తన జీవితంలోని చివరి రోజుల్లోనూ తన కర్తవ్యాన్ని మరిచిపోలేదు. ఈ రోజు మా అమ్మ ఓటు వేసింది. ఆమె గత కొద్ది రోజులుగా నీరు మాత్రమే తీసుకుంటోంది. తన చివరి కోరికగా ఓటు వేయడానికి తీసుకెళ్లమని మమ్మల్ని అడిగింది. అధికారుల సహాయంతో ఆమె ఆశయం నెరవేర్చాం'' అని తెలిపారు. ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అభ్యర్థించారు.

# బేబీకి అవసరమైన 5 బహుమతులు




**హైదరాబాద్:**

తల్లులు తమ బిడ్డల సంపూర్ణ పెరుగుదల, అభివృద్ధి గురించి తరచుగా ఆందోళన చెందుతారు. ముఖ్యంగా కాబోయే తల్లులు లేదా కొత్త తల్లులకు, వారి శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదలను నిర్ధారించడం, అవసరమైన అన్ని మైలురాళ్లను చేరుకోవడం చాలా కష్టం. కొత్త తల్లికి తన బిడ్డ అవసరాలన్నింటినీ తీర్చగలిగేలా వారు విశ్వసించగలిగే బహుమతి అందించండి. ఈ అందమైన ప్రయాణాన్ని చేయడంలో ఆమెకు సహాయపడండి. కొత్త తల్లి లేదా కాబోయే తల్లికి సంబంధించి బేబీ ఎసెన్షియల్ బహుమతుల కోసం ఒక పరిపూర్ణ మార్గదర్శి ఉంది.

పారాచూట్ అడ్వాన్స్డ్ బేబీ మసాజ్ ఆయిల్ అనేది 100% సహజమైన వర్జిన్ కోకోనట్ ఆయిల్, ఇందులో విటమిన్లు E&F ఉంటాయి. తల్లి పాలలో కూడా ఉండే కొన్ని వృద్ధి పోషకాలు ఈ విటమిన్లలో ఉంటాయి. ఇది నవజాత శిశువులకు సురక్షితమని డాక్టర్ సర్టిఫికెట్ పొందడమే కాకుండా, 3 విధాలుగా శిశువుల మెరుగైన ఎదుగుదలకు సహాయపడుతుందని సాంకేతికంగా నిరూపించబడింది. |బరువు పెరగడం, ఎత్తు పెరగడం మరియు బలమైన ఎముకలను ప్రోత్సహించడం ద్వారా మీ శిశువు చర్మాన్ని లోపలి నుండి లోతుగా పోషణనిస్తుంది.





# తమ ఓటు తమకు వేసుకోలేకపోయిన తెలంగాణ ఎంపీ అభ్యర్థులు

**ముందడుగు తెలంగాణ :**

హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవీ లత తమ సొంత నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. దీనికి కారణం మాధవీ లత నివాసం ఈస్ట్ మారేడుపల్లిలో మహేంద్రహిల్స్‌లో ఉండటమే. దీంతో ఇది మల్కాజిగిరి నియోజకవర్గంలోకి వస్తుంది. ఫలితంగా ఈమె తన ఓటును తనకు వేసుకోలేకపోయారు.

మరోవైపు హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ నివాసం రాజేంద్రనగర్ పరిధిలో ఉంది. ఈ ప్రాంతం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది. ఆయన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. దీంతో ఆయన కూడా తన ఓటును తనకు వేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. చేవెళ్ల ప్రాంతంలో ఎంఐఎం పార్టీ అభ్యర్థి ఎవరూ బరిలో లేరు. దీంతో తన ఓటును వేరొకరికి వేయాల్సిన పరిస్థితి నెలకొంది.

కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ఆమె ఓటు తాండూరు అసెంబ్లీ పరిధిలో ఉంది. ఆ ప్రాంతం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోకి వస్తున్నందున తన ఓటు తాను వేసుకోకుండా ఇతరులకు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలా, ఈ ముగ్గురు నేతలు తమ ఓటును తమకు వేసుకోలేకపోవడం గమనార్హం.

# దున్నపోతుపై పోలింగ్ కేంద్రానికి ఓటర్

**తొలి ఓటు ఎప్పటికీ గుర్తుండాలని ఆలోచనతో**




**ముందడుగు బీహార్:**

బీహార్ రాష్ట్రంలోని ఉజియార్‌పూర్ లోక్‌సభ స్థానంలో జీవితంలో తొలి ఓటు వేసిన ఓ యువకుడు ఆ సందర్భం ఎప్పటికీ గుర్తుండాలని వినూత్న రీతిలో పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. దున్నపోతుపై పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటు హక్కు వినియోగించుకున్నాడు. సమస్తిపూర్ జిల్లాలోని ఉజియార్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన యువకుడికి ఇటీవలే ఓటు హక్కు వచ్చింది. దాంతో తన తొలి ఓటు ఎప్పటికీ గుర్తుండాలని వినూత్నంగా ఆలోచించాడు. నల్ల చొక్కా, గ్రే కలర్ ప్యాంట్ ధరించి, తలకు ఆకుపచ్చ తలపాగా చుట్టి దున్నపోతుపై పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేశాడు. దున్నపోతుకు తలకు కూడా ఆకుపచ్చ తలపాగా చుట్టాడు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దానిపై నెటిజన్లు రకరకాల కామెంట్‌లు చేస్తున్నారు.

ముందడుగు

మంగళవారం, 14-5-2024, హైదరాబాద్











## మా బాధ్యతగా మేము ఓటేసినం.. !

### ఓటేసిన వారందరికి ముందడుగు థాంక్యూ..


ముందడుగు తెలంగాణ: ఓటు వేయడం ప్రతి వ్యక్తి సామజిక బాధ్యత.. మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే అందరూ ఓటెయ్యాలి. మన దేశంలోని సార్వత్రిక ఎన్నికలు ఏడు దశలలో జరుగుతున్నాయి. అందులో భాగంగా నాల్గవ దశ పార్లమెంటరీ సార్వత్రిక ఎన్నికలలో సామాజిక బాధ్యతతో చాలా మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

















# ఎన్నికల వేళ భారీగా పడిపోయిన గోల్డ్ రేట్లు

ముందడుగు

గోల్డ్ ప్రియులకు అదిరే గుడ్ న్యూస్. బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? అయితే మీకోసం అదిరిపోయే శుభవార్త. పుత్తడి ధరలు నేల చూపులు చూస్తున్నాయి. బంగారం ధర దిగి వచ్చింది. గోల్డ్ కొనుగోలు చేయాలని భావించే వారికి ఇది ఊరట కలిగించే అంశం అని చెప్పుకోవచ్చు. బంగారం ధరలు గత రెండు రోజులుగా దిగి వస్తూనే ఉన్నాయి. బంగారం కొనుగోలు దారులకు ఇది సానుకూల అంశం అని చెప్పుకోవచ్చు. బంగారం ధరలు ఏ స్థాయిలో తగ్గాయి? ప్రస్తుతం గోల్డ్ రేట్లు ఏ ఏ ప్రాంతాల్లో ఎలా ఉన్నాయి? వంటి అంశాలను మనం ఇప్పుడు ఒకసారి తెలుసుకుందాం. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఏపీ, తెలంగాణలో పసిడి రేట్లు దిగి వచ్చాయి. గోల్డ్ కొనుగోలు దారులకు ఇది ఊరట కలిగించే అంశం అని చెప్పుకోవచ్చు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లో బంగారం ధరలు ఏ స్థాయిలో ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.. మే 13న బంగారం ధరలు దిగి వచ్చాయి. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 110 మేర తగ్గింది. దీంతో గోల్డ్ రేటు రూ. 73,360 నుంచి రూ. 73,250కు దిగి వచ్చింది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర అయితే రూ.67,250 నుంచి రూ. 67,150కు తగ్గింది. అంటే ఈ గోల్డ్ రూ.100 దిగి వచ్చింది. పది గ్రాములకు ఈ రేట్లు వర్తిస్తాయి.